# కాకి

మహేంద్ర

గడియారపు ముళ్ళతో పోటీపడి పరిగెత్తుతున్న ఆ పట్టణాల రద్దీ కావల, పొద్దును జూసీ మాకుల నీడను జూసీ పనుల్లో మునిగిపోతున్న గ్రామాల నత్త నడకల కావల, ఉషః పవనాల్లో లేయెండ పడ్డప్పుడు సన్నగా కదిలి తళుక్కున మెరిసి నిశ్చలంగా మిగిలిపోయే పత్రానికి మల్లే కదిలీకదలక కదులుతున్న ఆ పల్లెపట్టుల నిశ్చల చిత్రపటాల కావల- ప్రపంచ ప్రవాహమంతా కాలసముద్రంలోకి దూకి అంతమౌతున్న వైనాన్ని అపహాస్యం చేస్తున్నట్టుగా, ఖాతరు చేయనట్టుగా, సవాలు చేస్తున్నట్టుగా నిలబడివుంది బైరాగుల సత్రం.

సత్రం గోడల మూలల్లో కాలపు గూళ్ళు అల్లుతున్న సాలీళ్లు కూడా పురాతన డైనాసోర్లకు వారసుల్లాంటి నిశ్శబ్ద బల్లులకు ఆహారం అవుతున్నాయ్. సత్రం ముందున్న చేద బావి గట్టునున్న వేపచెట్టులో కాకి ప్రాణాన్నంతా గొంతులోకి తెచ్చుకుని అరచిన అరుపు, ఆ నిశ్శబ్ద సంద్రంలో ఎండిన కట్టె పుల్లలా తేలిపోయింది. మూడు గంటలకు 'బాకరాపేట' నుంచీ 'నేరబైలు' కెళ్ళే బస్సు దుమ్ము రేపుకుంటూ సత్రం ప్రక్కగా సాగిపోయింది.

సత్రం పడమటి మూల పడుకున్న వాడు చేయి సాచి మోకాలి మీద చరచుకుని, అరచేతిని చూసుకుని, చీగిటీగ తప్పించుక పోవడంతో నిరాశపడి మోకాళ్ళను చిరుగుల పంచెలోకి తెచ్చుకోవడానికి కాక విఫల ప్రయత్నం చేశాడు. మరి కాస్సేపటికి తన జీబురు గడ్డంలోకి వేళ్ళు జొనిపి బరబర బరుక్కున్నాడు. అప్పటికి అతడు సరిగ్గా తిండి తిని రెండురోజులైంది. నిన్నటి వుదయం రంగంపేటలో తాగిన గుక్కెడు సద్దినీళ్ళు, వేడి పెనంమీద పడ్డ నీటి చుక్కలా హరించుకుపోయాయి. ఆకలి సముద్రంలా వున్న ఆ మరు భూమిలో, బైరాగుల సత్రం అనే పాపపు పానుపై శయనించి వున్న ఆ దరిద్ర నారాయణుడి పేరు వీరాస్వామి.

వీరాస్వామికొక బారెడు దూరంలో

ఒక బైరాగి పడుకుని వున్నాడు. అతని ప్రక్కనే ఒక సొరకాయ తాంబురా, జోలె, సత్తు కారియరు వున్నాయి. జోలెలో ఒక నల్లని దుప్పటి, కొన్ని చిన్నచిన్న పొట్లా లలో- బండారు, పసుపు, నామ కొమ్ములు వున్నాయి. అంతేగాక ఒక వస్త్రంలో కొన్ని పాత పుస్త కాలు, విరిగి శిథిలావస్తలో వున్న పాత కళ్ళజోడూ వున్నాయి. ఉక్కపోతవల్ల అతడి దేహం స్వేదసిక్తమయివుంది.

ఉన్నట్టుండి తన యోగనిద్రకు ఏం భంగం వాటిల్లిందో కానీ వీరా స్వామి చివాలున లేచి నిల్చుని నోటి మీదతడుముకుంటూ చుట్టుప్రక్కల, కప్పుకేసీ మార్చి మార్చి చూడ సాగాడు. మరికొన్ని నిముషాల తర్వాత ప్రక్కనున్న బైరాగి దగ్గరి కెళ్ళి "పెద్దాయనా, పెద్దాయనా" అంటూ తట్టి లేపాడు.

బైరాగి అతికష్టం మీద లేచి కూచోని, 'సద్గురూ' అంటూ ఆవు లించి వీరాస్వామి కేసి ప్రశ్నార్ధ కంగా చూశాడు.

వీరాస్వామి "పెద్దాయనా, నీ దగ్గర 'బల్లి శాస్తరం' వుందా?" అని అడిగాడు.జవాబుగా బైరాగి భ్రుకుటి ముడిచి దస్త్రం విప్పి పాతపంచాగం ఒకటి పట్టుకున్నాడు. శిథిలమైన కళ్ళజోడును, దారం తలచుట్టి వచ్చేట్టు పెట్టుకున్నాడు! వేలును నాలుకపై తడుపుకుంటూ పేజీలు త్రిప్పి, చివరికొాక పేజీ దగ్గర ఆగి వీరాసామి కేసి చూశాడు.

వీరాసామి నోటి మీద తుడుచు కుంటూ "నోటి మీద పొయ్యిందను కుంటా!" అన్నాడు. తర్వాత బైరాగి సన్నగా రాగం దీస్తూ బల్లి శాస్త్రం చదివి "నోటి మీద అని కాదుగానీ, క్రింది పెదవి అయితే 'సుభోజనం' అని రాసుండాది" అన్నాడు.

"అంటే భోజనం దొరకదనా...." దుర్గ్రాహ్యమైనదాన్ని అర్థం చేసు కున్నట్టుగా అన్నాడు వీరాస్వామి.

"తెలియకపోతే నోరు మూసుకో నుండే దానికి పొయ్యి నోటికి వచ్చి నట్టు వదరతావుండావుగదా! ఆడికి బల్లి శాస్త్రం అంటే నీకంత ఎగతా శిగా వుందా? ఏ వూరు మీది? యిట్టాంటి మాటలు మల్లా అనొద్దు. యిద్దో యిప్పుడు దొరకతావుందే ఆ తిండి కూడా పుట్టదు. తెల్లారనంగా బయల్దేరి ఎర్రావారిపాళెం, నెర బయిలు అంతా తిరుక్కొని మద్దానా నికి యీడికి వచ్చేటాళికి నాకు కండల్లోకి నెత్తురు పెరక్కొ చ్చింది. ఇదేం దేశమో-నాకు బుద్ధి తెలవంగా ఈపక్క అర సమ్మ



త్వరం వరసగా వచ్చంగాలే. ఓపినంత దూరం నడిచి సచ్చిసున్నమై వచ్చి ముసిలోడు గోరస్తా యీడ పడుంటే, లేపి కూసోబెట్టి-ఏందో విద్దేగారం వుండే మనిసి మాదిరి శాస్త్రుం చెప్పుతుంటివి. సదుంకునింది దేనికి? నల్గురికి సక్కజెప్పక పోతే- అనుకోని పోయ్యే వూపిరి పట్టుకోని లేసి కూసోని సెప్తా వుంటే-ముసిలోణ్ణి నాతో వసంతకం ఆడతా వుండావా!" బైరాగి వీరాస్వామిని తిట్టసాగాడు.

"ఏం శాస్త్రమో? నేనేమి నీ మాదిరిగా సదుంకున్నోన్నిగాదు. అర్థమయ్యే ఏడ్సుంటే మల్ల నిన్ను అడిగేది ఏంది? రూపాయికి ఎన్ని

"పద్మా! పద్మా! ఇలారా, ఆ ఎదురింటి ఆవిడ చీర ఎంత అందంగా వుందో, ఆవిడకు ఎంత చక్కగా మాచ్ అయిందో చూడు."

"చూడక్కర్లేదుగానీ అతిశయోక్తులు చెప్పవద్దని మీకు లక్షసార్లన్నా చెప్పి వుంటాను. గుర్తుంచుకోండి."

—మాదు మురళి (విజయవాడ)

అణాలో తెల్సోని ఏదో తెలిసీ తెలీక అడగతా వుంటే-దాంతో నీకేమి లెక్కకానీ. ఆదేమి రాసుండదో కొంచెం యివరం జెప్పు సామీ" అన్నాడు వీరాస్వామి.

"ఏవిటి మడిసిగావుందువు నువ్వు! నేనేవి అరవమా, మలబారా మాట్టాడేది? లేకుంటే అది నిమస నిమసానికి మారిపోవునా? ఒకసారి జెప్పినానంటే మళ్ళా నువ్వు ఏడన్నా పొయ్యి ఇశారణ జేసుకో. ఈ ప్రక్క అరవదేశంకాన్నించీ, ఆ ప్రక్క మళయాళదేశం కాన్నించీ ఎంత దేశం తిరిగుందును? 'ఏవిరా ముసిలోడా, యిట్ట జెప్తివి' అని ఎవ్వడేకాని కొచ్చిన్ ఏఖుండునా? మాటిమాటికి చెప్పేదిలే. నీకీపొద్దు పెండ్లిబోయినం రాసుండాది" అని కొంచెం ఆగి "ఏవయ్యో! యీ పక్క యీ నెల్లో పెండిండ్లు విశేషమే. పక్కూర్లో ఏమన్నా పెండ్లా? అప్పుడే ఏందో మేళము యిన్పించెనే" అన్నాడు బైరాగి.

"ఈ సుట్టుపక్కల యిట్ట నాలుగు మైళ్ళు, అట్ట ఆరుమైళ్ళు ఊరూలే. కాడూలే" అని, ఏదో ఆలోచనలో పడ్డట్టయి అంతలోనే తేరుకుంటూ "ఎన్నిగంటలకు వినుంటావు?" అన్నాడు.

బైరాగి కళ్ళు మిటకరించి బయట కరకరలాడుతున్న ఎండను చూసి "మిట్టమద్దాన్నం పన్నెండు-వొంటి గంట మధ్యలో" అన్నాడు.

దాంతో వీరాస్వామి చివాలున లేచి సర్దుకు కూచుని "అయితే నివ్వినింది పెళ్ళిమేళం కాదయ్యో, అది నిఖరంగా దెయ్యాల మేళమే! నీకు ఈ జాగా కొత్తగా వుందే? బైరాగుల సత్రం అంటే యీ పక్క పసల్ని మేపుకునే ఎర్రిగొల్లోడు కూడా చెప్తాడు. మైలగుడ్డలు మోసే గూని సాకలోడు కూడా చెప్తాడు. మిట్టమద్దాన్నం, నట్టనడిరేతిరి ఈ సత్రం మీద దెయ్యాలు పోతాయేమో! నేనప్పుడే అనుకున్నా! ఎప్పుడైతే తెల్లారి పది గంటలకు సత్తరంలోకి అడుగుపెట్టి, నరమానవుడు కూడా కన్పించకపోతే

ఈ ఎండకు భయపడి ఈడ పడుకున్నప్పుడే అనుకున్నా. నిద్దర్లో ఏందో నా గుండెల మీద బలంగా కూసున్నప్పుడే అనుకున్నా. నువ్వు ఈడికి రాబట్టి సరిపోయిందిగానీ పెద్దాయనా, లేకపోతే నాకీ పొద్దు పెళ్ళి బోయనంగాదు-నేను దెయ్యాలకు యిందుబోజనం అయిపొయ్యేందునుకదా" అన్నాడు. అతని శరీరం మీద వెంట్రుకలు నిక్కపొడుచుకుని వున్నాయి.

బైరాగి పంచలో కూరుకుపోయిన మొలత్రాడునుంచి ఒక సత్తుబిళ్ళను లాగి చూపుతూ "ఎవుడు వీడు? వీరాంజనేయులు. వీడు సూసినాడంటే భూత ప్రేత పిశాచాలు పలమలమాడిపోతాయి. ఇంత దేశం తిరిగినానంటినిగద. ఏడా ఒంటిగా పండుకోలే దనుకుంటావా? మంచి నడికోనలో పడుకున్నా. నక్కలు తిరిగే బండమీద పడుకున్నా. గూబలు కూసునే మర్రిసెట్ల కింద పడుకున్నా. ఇప్పుడు కాదుగానీ నేను మంచివాయిసులో షండంగా కామినీ పిశాచాలని మడిసెరువు ప్రారవకాడ-పొద్దు పొయ్యిందంటే వాటి పని ఏం పట్ట తరంగాదు. మొగోడొకడు దొరికితే ఆ రాత్తిరికి వాటికి పెద్ద పండగ. తెల్లారేకాడికి వాడు నెత్తురు కక్కోని సావాల్సిందే. అట్టాతావున కూడా ఒక సవయంలో ఒంటిగా పడుకున్నా. ఈడ వీడుండంగా అవిటికి ఈ సత్తరం గడప తొక్క తరమా?" అన్నాడు.

"అయితే ఈ రేతిరికి కూడా సత్తరం వదలవా ఎట్లా? నిన్ను సూస్తావుంటే దానికి కూడా పాలు మారేవాడివిగాలేదే" అన్నాడు వీరాస్వామి.

"అంతగాక. ఎంతలేదన్నా తెల్లారి కాన్నించీ నడీ మద్దానందాకా పది మైళ్ళు నడిసుంటా. ఈ వుడికి కాలంలో నీకు మాదిరిగా తెల్లారొక సోట, సందేళొక చోట పరుగులు

---

"అసలు మీ జీవితంలో ఒక్కసారన్నా సరిగా చెప్పిన టైముకొచ్చారా? ఆఖరికి మన పెళ్ళి సమయంలో కూడా ఆలస్యంగానే వచ్చారుగదా?"

"అవును. దురదృష్టవశాత్తూ యింకాస్త ఆలస్యంగా రాలేకపోయాను. సరే, ఆ రోజు నువ్వు కూడా ఆలస్యంగా వస్తే సరిపోయేదిగా! మన పెళ్ళే జరిగివుండేది కాదు- నా ఖర్మ యిలా తగలడి వుండేదీకాదు."

—మాదు మురళి (విజయవాడ)

---

పారేందుకు నా గుండా కాదు" అన్నాడు బైరాగి.

"మరి నాకీ పొద్దు యిందుబోజనం రాసుండావి అంటివిగద. ఇద్దో- నేనూ నీకూడా రాత్రికి సత్రంలోనే పండుకుంటా. ఏట్టావస్తాదో తిండి- సూస్తా! తెల్లారేకుందికి నీ పలుకు జరక్కపోతే నువ్వు తాంబూరాయిం చుకోని, గుండు గొరిగించుకోని పోతావా?" అన్నాడు వీరాస్వామి సవాలుగా.

"ఒరే! నువ్వు ఈడ గాదు. ఆ బాకరాపేట కనమలో కాదు, ఏడేడు పద్నాలుగు సముద్రాలకావల ఒంటి స్థంభం మేడ కట్టుకోని సిపాయ్‌లు పహార్ తిరగతావుంటే అంస తూలికాతల్పం మీద పడుకున్నా, జరిగేది జరిగి తీరాల. అది రాత- దాన్ని తుడిపేడానికి ఆ సర్వేశ్వరుని వల్లకూడ కాదు" అని నిర్ధారిం చేశాడు బైరాగి.

పొద్దు పోయింది. సత్రంలో చీకటి అలుముకుంది. బైరాగి వేపచెట్టు క్రింద మూడురాళ్ళు పెట్టి పొయ్యి చేశాడు. దానిపై సత్తుచెంబులో ఎసరు పెట్టాడు. జోలెలో మిగిలిన ఒక తవ్వ బియ్యం కడిగి అందులో పోశాడు. అన్నం వుడుకుతుండగా లేచి ముఖం కడుక్కొని సత్రంలో కెళ్ళి, గోడకు తగిలించి వున్న నల్ల ముంతలోని ఆముదం పోసి దీగుట్లో ప్రమిద ముట్టించాడు. శిధిల సత్రంలో దీపం వెలిగింది. అసుర సంధ్యవేళ దాటుతూనే అతడు భోజ నాని కుపక్రమించబోతూ వీరా స్వామి కోసం చూశాడు.

ఆ సరికి వీరాస్వామి సత్రానికొక ఫర్లాంగు దూరంలో రోడ్డుమీద నిల బెట్టిన లారీప్రక్కన నిలబడి, ఎలా గయినా తనను బాకరాపేట దగ్గర కానీ, రంగంపేట క్రాసు దగ్గర కానీ, తిరుపతిలోకానీ దింపేయ మని డ్రయివరును ప్రాధేయపడు తున్నాడు. ఆ మాత్రం సాయానికే అతడు మరుజన్మలో డ్రయివరు కడుపున పుడతాననీ, అతని చర్మంతో చెప్పులు కుట్టిస్తాననీ భంగపడుతున్నాడు.

లారీ ప్రక్కనున్న చింతచెట్టును కొంతమంది ఆ మూలాగ్రంగా నరికి కట్టెల్ని బాడీలో వేస్తున్నారు. తెల్లారేదాకా బండి కదలదని డ్రయి వరు చెబుతున్నా, వీరాస్వామి దాన్ని నమ్మే పరిస్థితిలో లేడు. డ్రయివరు చెబుతున్నది తనను ఎక్కించుకో కుండా వెళ్ళడానికొక సాకుగా మాత్రమే అతడికి కన్పిస్తోంది.

చివరికతడు నిరాశాతప్తుడై సత్రం లోకి తిరిగి వచ్చాడు. ఆ సరికి

బైరాగి తిన్నసత్తు గిన్నెలను బావి గట్టున పెట్టి కడుక్కుంటున్నాడు.

"ఎప్పరాడ?" అని, వీరస్వామి దగ్గ డంతో "సువ్వాయ్యో! నువ్వింకా పొయ్యినావేమో అనుకున్నా!" అన్నాడు బైరాగి.

"పోదామనే అనుకున్నా. ఆ దైవోరు నా కొడుకు నన్ను ఆడేడా సెందనీలేదు. కానీ ఈ పొద్దుటికి రెండు దినాలయింది- రేపటికి మూణ్ణాలవుతుంది, తిండి తినక. అంతేగద!" అన్నాడు వీరాస్వామి.

"సరైనోడిగా వుండావే. చెప్పుంటే నేను నీకు కాసంత కూడు పెట్టుం దునే!" వాపోయాడు బైరాగి.

"సరే, సరే! సంగటికూడు పెట్టే టోడివి యిందుభోజనం దొరకతా దని ఎందుకంటివి? కానీ, సరిగ్గా కుదిరింది. ఈ పొద్దు తెల్లారేకుందికి నీ మాట బెండుపోతే నీ పని కుక్క లికి కూడా వుండదు" అని తువ్వాలు పరుచుకుని సత్రంలో పడుకున్నాడు వీరాస్వామి.

బైరాగి వృద్ధాప్యపు కానుకలుగా యిప్పుడిప్పుడే కొంచెం చెవిటితనం వస్తోంది. వీరాస్వామి ఎవర్నో తిడు తుండడం మాత్రం అతనికి అర్ధ మయ్యింది. బహుశా డ్రయివర్ని కాబోలు అనుకున్నాడు. తర్వాత బైరాగి సత్రం ముందు కూచుని

"ఏమండీ! ఈ రోజు మన పెళ్ళి రోజుకదా! నాకేదైనా నెక్లెస్ బహు మతిగా తేలేకపోయారా?" అంది భార్య.

"నీకు నెక్లెస్ తెద్దామని రెండు సార్లు నగలంగడికి వెళ్ళానే! వెధ వలు రాత్రి పదైనా అంగడి యింకా తెరిచే వున్నారు" అన్నాడు విసుగ్గా.

—మాదు మురళి (విజయవాడ)

అంధకార బంధురమైన అనంత రోదశిలోకి చూస్తూ తత్వాలు పాడ సాగాడు-

'వెతికితే కనపడని వస్తువు
ఎక్కడున్నది గురువరా?
ఆత్మరాముల పూజ చేసి
మనసులో శోధించరా!
ఊరులేని దారిలోన
నీళ్ళు లేని బావిరా!
నీళ్ళు లేని బావిలోన
మూడురంగుల చేపరా!
ఇంటి ముందర చింతరా
అది చిగురుకొమ్మల మానురా!
కొమ్మ విరిగి నేలబడితే
అది బ్రహ్మ రాసిన రాతరా....!'

బైరాగి గొంతు జీరలో తెలియని నైరాశ్యం ధ్వనిస్తోంది. దీగుడులో ఆముదం దీపం కొడికడుతోంది.

* * *

మొదటి దొంగ:-ఏరా జేబులు యమ స్పీడుగా కత్తిరిస్తున్నావట?
రెండవ దొంగ:- మరేం లేదు! కొన్ని రోజులు సెన్సారాఫీసులో ప్యూనుగా పనిచేశాన్లే!
—మాదు మురళి (విజయవాడ)

తెల్లవారింది. ఏడుగంటలు కాక ముందే సత్రంలోకి కొట్టిన నీరెండ చురచురలాడసాగింది. బైరాగి అప్పటికే లేచి ముఖం కడుక్కుని, పగిలిన అద్దం ముక్కలో చూసుకుంటూ నామాలు దిద్దుకుంటున్నాడు. ఆపై జోలెలోకి సామానులన్నీ సర్దుకున్నాడు. అంతలోనే ఏదో జ్ఞాపకం వచ్చినట్టయి,జోలెలోనుంచీ పంచాంగం తీసి చూసుకోసాగాడు.

వీరాస్వామి బైరాగి కూనిరాగంతో మేల్కొన్నాడు. అతడి వొళ్ళు తేలికగా వుంది. బెండులా తేలిపోతోంది. చెవులు గుయ్మంటున్నాయి. వీరాస్వామి లేని సత్తువను తెచ్చుకుని పూనకం వచ్చినవాడిలా బైరాగి ముందుకు వచ్చేశాడు.

భక్తి పారవశ్యంతో రాగాలు తీస్తున్న బైరాగి, ఎదుటివాణ్ణి చూడాల్సిన అవసరం లేనట్టుగా, తల కూడా పైకెత్తలేదు. వస్తూనే వీరాస్వామి ముందుకురికి బైరాగి దగ్గర్నుంచీ పుస్తకాన్ని లాక్కున్నాడు.

"ఏంది నువ్వు సిదిగేది- దిబ్బల్లో కోడిపిల్ల సిదిగినట్లు? మనుసులు నమ్మేట్టుంటే మీరు అబ్బనంగా మింగేయరా లోకాన్నే! నామాలేసుకొని, సొరకాయ బుర్ర ఎత్తుకోని, గడ్డాలు పెంచుకోని, పాట్లు పాడుకుంటూ దేశంమీద పడి- ఇదా మీరు జేసేది? నమ్మేట్టుగా వుంటే మీరు మనుసుల్ని కోతుల్ని జేసి ఆడించరా, తోలుబొమ్మలోడు గదా జుట్టు పోలిగాడ్ని ఆడించినట్టు. పెళ్ళి భోజనమంట. యిందు భోజనమంట. సద్దిసంగటి లేకుండా ముడిసి అఘోరిస్తా వుంటే యిందు భోజనమంటావా? ఆడికి నేను నిన్ను ఎగతాళి జేసినానా, నన్ను నువ్వు జేసినావా? సెప్తారా, కీళ్ళు కీళ్ళు ఇరిచేద్దునా? నీయమ్మ దొంగసన్నాసి నా కొడకా" చేత్తో చంపల మీద పొడుస్తూ కళ్ళల్లో క్రోధం ఉట్టి పడుతుండగా అన్నాడు వీరాస్వామి.

బైరాగి కళ్ళలో భయవీచికలు ప్రాకాయి. మీదిమీది కొస్తున్న వీరాస్వామికి దూరం దూరంగా అతడు జరిగాడు.

"నువ్వు సెప్పింది గట్టిదైతేఎందుకు జరక్కుండా పొయ్యిండు. రాత్రిం

పగుళ్ళు ఎట్టికి దొరికిందిగదాని బైరా గుల సత్రంలో పడుకోని పొర్లతా వుంటే తోచినకాడికి-నీకు కాలు మీద పడేది, చేతి మీద పడేది తెల స్తావుందా? నీలో లొసుగు పెట్టు కోని శాస్తరంమీద పడికొట్టుకుంటే ఏం లాభం?" అన్నాడు బైరాగి.

"ఒరొరే! తాసికలు మాసికలు జేసి నల్లిని బల్లిని చేసేందుకు నీకొకరు జెప్పాల్నారే ముసిలోడా! రాత్రి ఏం కూస్తివి? మాట దప్పితే తాంబూరా యించుకోని గుండు గొరిగించు కుంటానంటివా, లేదా? అయితే నోటి మీద 'ధన్' అని పడతా వుంటే తెలీకుండా పడుండే తాగు బోతు నాకొడుకు మాదిరిగా వుం డానా నేను జిత్తులమారి కిండ్లకు, నీ గుంతనక్క కండ్లకు? ఇంక నోరెత్తద్దు. ఎత్తితే ముందుదెబ్బ. మళ్ళదేమాట......" వీరాస్వామి బైరాగి కేసి తీంబ్రడించి చూడ సాగాడు.

కదిలితే మీద పడేట్టున్న సింగంకేసి జింకపిల్ల జూసినట్టు పరి రెండు నిముషాలసేపు బైరాగి వీరాసామి కేసి అలానే చూస్తుండిపోయాడు. ఇంతలో చేదబావి దగ్గర ఎవరో బాటసారులు నీళ్ళు చేదుకోసాగారు. దాంతో మళ్ళీ బైరాగికి కొంత ధైర్యం చిక్కింది.

పాపం పట్టుమని పాతికేళ్ళు నిండని పాపారావుకు చెవుడొచ్చే సింది! కంగారుగా చెవి స్పెషలిస్ట్ గోకర్ణం దగ్గరకు వెళ్ళాడు. ఆ చెవు డికి కారణమేంటో తెలుసుకోవాలని పాపారావును బిగ్గరగా ప్రశ్నించడం మొదలెట్టాడు డాక్టరు. "మీరెక్కడ పని చేస్తుంటారు? ఏదైనా ఫ్యాక్ట రీలోనా?"

"కాదు."

"మరి ఏదైనా బేండు మేళం కంపెనీలోనా?"

"కాదు."

"ఇంతకీ మీ రెక్కడ పని చేస్తారు?" అనడిగాడు మరీ బిగ్గరగా.

"మహిళా మండలిలో."

—మాదు మురళి (విజయవాడ)

"ఇంత దేశం తిరిగినా ఎప్పడూ ఈ మాదిరిగా మాట్లాడ్లే! సన్యాసోడంటే ఒక బయిం, ఒక విస్వాసం. ఇదేం మాయదేరికొంపో-ఒక నిలుపులే, ఒక నిమందంలే. మూడేండ్లు సాముజేసి మూలుండే ముసిలోణ్ని కొట్టినట్టుంది, కత" అంటూ లేచి అతడు తాంబురా నందుకో బోయాడు.

వీరాస్వామి బైరాగి మీదకు పిచ్చి కుక్కలా దూకాడు. మెడ వంచి వీపు మీద 'ఫెడీల్, ఫెడీల్'మంటూ

గుద్దాడు. "ఆఁ", "ఆఁ", "అయ్యో", "దేవుడో" అంటూ బైరాగి వుండ చుట్టుకుబోయాడు. మళ్ళీమళ్ళీ మీద పడిపోతున్న గుద్దులను ఆపుకోడంకోసం అతడు చేతులు అడ్డం పెట్టసాగాడు. దాంతో వీరాస్వామి మరింత రెచ్చిపోయాడు. "చేతులు అడ్డంపెడ్తావా, పడిసావనీ అని. నీ టక్కులు నాకాడ కట్టిపెట్టు. సత్రం పక్కనే గుంత దీసి పూడ్చేద్దును. తెలుసుకో" అంటూ మోకాలితో అతడి డొక్కలో కుమ్మాడు.

ఇంతలో బైరాగి మెడలోని రుద్రాక్షమాలకున్న లోహపు తీగ తగిలి వీరాస్వామి మోచేయి కోసుకుపోయి రక్తం కారసాగింది. "యినపతీగల దండ ఏసుకోనుండావుగదరా! ఎదిరి గుండెల్లో దింపుతావురా! యీ పొద్దు నీ ప్రాణం కడిగేస్తానురా" అంటూ వీరాస్వామి బైరాగిని అండినచోటల్లా క్రుమ్మసాగాడు. బైరాగి దెబ్బలకు తాళలేక మూల్గుతూ వుండ చుట్టుకుబోయాడు.

"సావు నా కొడకా. రేపు మర్నాటికి యిట్టాంటి జల్లిమాటలు జెప్పవు. సేసింజాలక నోరు తెరస్తావుండావా. ఆడికి పేలు పో. ఈడీడ దగ్గర ఊరులే. లేకపోతే గుండు గొరిగించేసి, ఎఱ్ఱపన్ను, సున్నం పట్లు దీసి, తాటాకులు కట్టి కంచర గాడిద మీద మూడూర్లు మెరవణి తిప్పేద్దును. ఏవనుకున్నావో.." అని విసవిసా నడచి, అంతలోనే అలసిపోవడంతో గస పోసుకుంటూ వేప చెట్టు మొదట్లో కూలబడ్డాడు. మరో అయిదు నిముషాల తర్వాత బాకరాపేట వైపు నడవ సాగాడు.

* * *

దాదాపు అరగంటసేపటికి బైరాగి తనను తాను సమాళించుకుని లేచి కూర్చున్నాడు. వీపు మీద, మోచేతులూ, కాళ్ళ మీద గీసుకుపోయి రక్తం వస్తోంది. వీపు నిలవడంలేదు. త్రొక్కిసలాటలో బొటనవ్రేలు చితికిపోయింది. చివరికెలాగో పడుతూ లేస్తూ రోడ్డు మీదికొచ్చాడు బైరాగి. వొంగిపోతున్న నడుమును చేత్తో పట్టుకుని వంగి వీరాస్వామి పోయిన దిక్కుగా చూస్తూ అతన్ని తిట్టసాగాడు.

"ఎదవాఁ సన్యాసోన్ని కొట్టినోడికి

---

"ఏంటోయ్ గోపాలం! ఈ పక్కగదిలో ఏదో గోలగా వుంది?"

"ఏం లేదోయ్! మా ఆవిడ ప్రక్కింటావిడతో ఏదో రహస్యం చెపుతోంది."

—మాదు మురళి (విజయవాడ)

---

మంచికాలం లేదురా. నీ సేతుల్లో పురుగులు పడతాయిరా. నీకు మంచి సావు రాదురా పాపాత్ముడా! నేలను పోయే చీడకు ద్రోహం చేసుండను. నా పాపం పోసుకున్నావు గదరా! నీ కొంప అడియాలం లేకుండా పోతుందిరా! ఎదవ, ఎదవ! నీ కొంప గుండమై పోతుందిరా! నీ కొంప కూలి నీ బిడ్డుపాపలు పచ్చులై పోతార్రా! నీకు దూమురాదా. వొళ్ళు పుండు చేసేసినావు. నీకు సచ్చువాయి కొట్టదా....” తర్వాత నాలుగడుగులు నడవ ప్రయత్నించాడు బైరాగి. కాళ్ళు కదలడం లేదు. అడుగులు పడటం లేదు. నడుము నిలవడం లేదు. వేసిన ప్రతి అడుగు పాతాళంలోకి పోతున్నట్టుగా వుంది. ఈ వ్యర్థ ప్రయాసల అనంతరం బైరాగి తిరిగి సత్రంలోకి వచ్చేశాడు.

ఆకసం కప్పుమీదకు సూర్యుడు బల్లిలా ప్రాకసాగాడు. కుంటి కుక్కల్లా బస్సులు ఎగుడు దిగుడు బాటలో సాగిపోయాయి. మధ్యాహ్న మార్తాండునికి భయపడి జీవ జాలమంతా ఎక్కడి కక్కడ ఒరిగిపోయింది. సత్రం చుట్టూ వున్న బీడు భూముల్లో సుడిగాలి రేగింది. వేపచెట్టు తీవ్రంగా కంపించింది. వున్నట్టుండి అతడు జ్ఞాపకం వచ్చినవాడిలా పంచాంగం విప్పి చూసుకున్నాడు. ధిగ్గున తల ఎత్తి కప్పు కేసి చూశాడు. రకరకాల సైజుల్లో పది పన్నెండు బల్లులు కీటక సంహారకాండలో మునిగి వున్నాయి. తిరిగి పుస్తకంలోకి చూసుకుని విద్యుద్ఘాతం తిన్నవాడిలా కంపించి పోయాడు బైరాగి.

నాటి హృదయం నామాలు దిద్దుకుంటున్నప్పుడు మెడమీద ఏదో పడ్డట్టయి చూశాడు బైరాగి. జానెడు పొడుగున్న మచ్చలబల్లి మళ్ళీ గోడనెక్కుతూ కన్పించింది. ఫలితము అప్పుడే చూసుకుందామనుకున్నాడుగానీ, వీరాస్వామి ఈ మధ్యలో ఇంత రభస చేశేసాడు. ఫలితము చూడగానే అతడు హతాశుడై పొయ్యాడు.

“సావు నా కొడకా! ఈడనే గుంత తీసి పూడ్చేస్తా” అంటూ కొట్టిన

---

“మనిద్దరం ఆనందంగా ఏకాభిప్రాయంతో కలసివున్న తేదీలన్నీ ఓ చోట రాసి వుంచానులే.”

“నిజమా! ఏదీ ఆ డైరీ ఓ సారి చూపించరూ?” అంది భార్య.

“డైరీలో కాదే వెర్రిదానా! చెక్కుబుక్కులో రాసినవి.”

—మాదు మురళి (విజయవాడ)

---

వీరాస్వామి గుర్తుకొచ్చాడు. వున్నట్టుండి దెబ్బలు తగిలిన చోట్లంతా బాధ ఎక్కువైనట్టు తోచిందతనికి. బైరాగి వొళ్ళంతా భయంతో చెమట్లు పోశాయి. ఎక్కడో దూరాన గుడ్లగూబ వికృతంగా కూసింది.

'మద్దేనం, నట్ట నడిరేతిరి ఈడ దెయ్యాలు పోతాయియ్యో?'

'నువ్వినింది నిఖరంగా దెయ్యాల మేళమే!'

'నువ్వీడకు రాబట్టి సరిపోయింది గానీ, ఈ పొద్దు నాకు యిందు భోజనం కాదు, నేనే దెయ్యాల పెండ్లిలో పలారం అయిపోయుందును గదా?'

బైరాగి గుండె ఎక్కువగా కొట్టుకొంటోంది. ఎక్కడనుంచో మేళం విన్పిస్తుందోనని అతడు చెవులు దోర వెట్టి, అంతలోనే మూసుకున్నాడు. వున్నట్టుండి మొల త్రాడును లాగి, ఆంజనేయుల బిళ్ళను చూసుకున్నాడు. పాత మొల త్రాడు తెగి చేతికొచ్చింది. ఒళ్ళ శరీరపు రాపిడికి గుర్తై బొమ్మలేశ మాత్రంగా కూడా కన్పించడం లేదు. తెగిన మొలత్రాడును అతడు బిళ్ళతో సహా భుజానికి కట్టుకున్నాడు.

అతడికి నోటిలో చెమ్మ తగ్గింది. తల ద్రిమ్మరించింది. వొళ్ళంతా వేడిపొగలు రేగాయి. అతడికి విన్న దెయ్యాల కథలన్నీ గుర్తుకొచ్చాయి. మరో పది నిముషాలు గడిచాయి. ఒంటిగంట ప్రాంతంలో ఒక ముసలావిడ సత్రంలోకొచ్చి ఉసూరుమంటూ కూలబడిపోయింది. పావు గంట తర్వాత హాయిగా వూపిరి పీల్చుకున్నాడు బైరాగి. అంతలో వులిక్కిపడి ముసలావిడ కాళ్ళు చూశాడు. దేవుడి దయవల్ల ఆమె కాళ్ళు సవ్యంగానే వున్నాయి. 'ఫర వాలేదు, ఇంక దెయ్యాల భయం లేదు' అనుకుని విశ్రమిస్తున్నట్టుగా అతడు గోడమీదకు వాలాడు.

నుసిదేరిన పాత సుద్ద గోడలనుంచి, మట్టి రాలసాగింది. కప్పులో త్రావులు వంగి, లాదురాళ్ళు కొన్ని వూడి వున్నాయి. సుడిగాలికి కొమ్మలు విరిగి కప్పుమీద పడేట్టుగా, వడగాల్పులు రేగాయి. 'ఏనాడు కట్టిందో ఈ సత్రం, ఈ పొద్దుటికిది కూలిపోవడం ఖాయం.' అంతలో మళ్ళీ అతనికి 'బల్లి పాటు' గుర్తుకొచ్చింది. 'సందేహం లేదు. ఈ రోజు ఈ సత్రం కూలి పోవడం ఖాయం' అనుకున్నాడు బైరాగి. ఎక్కడో బల్లి టపటప కొట్టుకుంది. 'కృష్ణ- కృష్ణ! అది అవునని పలకతావుందే?' చివాలున

లేచి జోలె, తాంబూరా ఎత్తుకుని రోడ్డుమీద కొచ్చేశాడు బైరాగి.

రోడ్డులో ఎంత చివర నడుస్తున్నా, ఏదో బస్సు వచ్చి గుద్దేస్తున్నట్టు అన్పించసాగింది అతనికి. ఎర్రటి ఎండలో, బీడువారి గాలికి రేగిన ఎర్రదుమ్ములో ఎవరో త్రోసుకు పోతున్నట్టు నడవసాగాడు బైరాగి. దాదాపు మూడుగంటల ప్రాంతంలో ఒక పల్లె దగ్గరకొచ్చి పసువుల ఆసుపత్రి కోసం వేసున్న షెడ్డులో కూలబడి పోయాడు బైరాగి. ప్రక్కనే కొంతమంది కూలీలు, ఆడ- మగ కలిసి యిరవై మంది ఏదో మిద్దె కట్టడంకోసం రాళ్ళు కొడుతున్నారు. అందులో వీరా స్వామికూడా వున్నాడు.

పొద్దు వాలింది. కూలీలు రాళ్ళు కొట్టడం ఆపి, షెడ్డులోకి వచ్చే శారు. కొంతమంది కొలిమిలో మొద్దువారిన ఉలులు పదును పెట్టుకో సాగారు. మరి కొంతమంది పొవ్వులు జేసి వంటలు ప్రారం భించారు. ప్రొద్దొక ప్రక్క గూట్లో పడకముందే అన్నాలు తినడం ప్రారంభించారు.

మరి కొంతసేపటికి ఎవ్వరో లేపి నట్టయి లేచి కూచున్నాడు బైరాగి. ఎదురుగా యముడిలా కన్పించాడు వీరాస్వామి.

మంగలి షాపులో....

కస్టమర్: ఇదేమిటయ్యా! అన్నీ భయంకర హత్యలూ, దయ్యాలూ, ఘాతాలూ కథలున్న పుస్తకాలు పెట్టేవ్?

మంగలి: వాటివల్ల నా పనిసుల భమవుతుందండీ!

కస్టమర్: ఎలా?

మంగలి: ఏంవుందండీ! కస్టమర్లు ఈ పుస్తకాలు చదివితే భయంతో వారి వెంట్రుకలు నిక్కబొడుచుకొని నిలబడతాయి. అప్పుడు వాటిని చాలా సులువుగా కత్తిరించవచ్చు సార్!

— మాదు మురళి (విజయవాడ)

"ఇంకా బతికే వుండావా? తెల్లారి నే కొట్టిన దెబ్బలకు యింకా బతికే వుండావా! నీపడుకోనుండే వాలకం జూసి నువ్వు సచ్చినావనుకున్నా" అన్నాడు వీరాస్వామి.

వీరాస్వామిని చూడగానే చివరి ఘడియల్లో వున్నా నేమోనన్న స్పృహ వచ్చేసింది బైరాగికి. నోరు కదిలిందగానీ, అతని నోట మాట రాలేదు.

"ఏవి, నీ వాలకం జూస్తావుంటే ఈ పొద్దుటి కేమీ తిన్నట్టులేదు. ఏడన్నా గోడ మీద పొయ్యే బల్లిని నోటి మీదకు తోసుకోనుండ

ఆఫీసులో అందరూ అడగమని పోరు పెడితే ధైర్యం తెచ్చుకొని అడిగేశాడు తన ఆఫీసర్ని జీతం పెంచమని.

"నీ జీతం ఎప్పుడో పెంచాను కదయ్యా" అన్నాడు ఆఫీసరు.

"అలాగా! నా భార్య ఆ విషయం చెప్పనేలేదు సార్" అన్నాడు ఆ భార్యా విధేయుడు.

—మాదు మురళి (విజయవాడ)

కూడదా? సత్రంకాడికి యిందు భోజనం నడిచి వచ్చేసుండు" ఎగతాళి చేశాడు వీరాస్వామి.

తర్వాత వీరాస్వామి వండిన అన్నాన్ని ఆకులో పెట్టుకుని, రాళ్ళు కొట్టడంవల్ల బొబ్బలు తేరిన చేతులతో ఊదుకుంటూ తిన్నాడు. మిగిలిన దాన్ని ఆకులోనే పెట్టి బైరాగి చేతికిచ్చి తినమన్నాడు. ప్రక్కనున్న బోరింగ్ బావి దగ్గర కెళ్ళి నీళ్ళు తెచ్చి బైరాగి సత్తు కారియర్‌లో పోశాడు.

చేతులు అదురుతుండగా తింటున్న అన్నం పెదవుల చివర్ల జారుతుండగా, తొందరగా తినడంవల్ల పొత్తి కడుపు పట్టుకుంటూండగా, ఆవురావురు మంటూ తిన్నాడు బైరాగి. తర్వాత భుక్తాయాసంగా అలాగే వాలిపోయి, మరికొంతసేపట్లో గుర్రుపెట్టి నిద్రపోసాగాడు. కూలీలందరూ నిద్రపోయే వరకూ బైరాగుల సత్రంలో తనకూ బైరాగికీ మధ్య జరిగిన కథను చతుర చతురంగా చెప్పసాగాడు వీరాస్వామి. మగవాళ్ళు ముసిముసిగా నవ్వితే, ఆడవాళ్ళకందరికీ నవ్వీ నవ్వీ పలకమారింది.

* * *

తెల్లారి బైరాగి లేచేసరికి ఎక్కడనుంచో వచ్చి ఒకావిడ అతని ముందు కూచుంది. ఆమె ప్రక్కన్నే ఆమె మొగుడ్ని కాబోలు- చేయి పట్టి లాక్కు వచ్చింది.

"ఏవయ్యో! నువ్వ బలేశాస్త్రగాడంటవే. లేసి ఈ సంగతి సెప్పు! బల్లి నాకు ఈడపడింది" అంటూ చేత్తో తొడ మీద సూపింది.

దాంతో కూలీలందరితోబాటూ వీరాస్వామి నవ్వాడు. బైరాగికి ఉక్రోషం వచ్చేసింది. "శాస్త్రం ఒకనాటికీ తప్పిపోదు. ఎయ్యిమంది ఎయ్యి రకాలుగా అనుకోనీ, ఆరునూరుకానీ, అగ్గురారం బీడుకానీ- అది తప్పదు."

"నీకు ఎప్పుడు తెలిసేది? నిన్నయిట్ట కూసేగద నా దగ్గర సావుదెబ్బలు తింటివి. మళ్ళా ఈడకు కూడా తయారైనావా? ఈడ వీళ్ళం

దరికీ నీ పెతాపం తెలుసు. నేనే చెప్పినా'' అన్నాడు వీరాస్వామి.

''ఇదుగో, యిప్పుడు కూడా చెప్తా వుండా! నిన్న నువ్వు ఏడపడిందో సరిగ్గా చెప్పివుంటే అది జరిగే వుండు. కాకపోతే అది నిన్న నా మెడ మీద పడింది. దాని ఫలితము నిన్ననే కనబడిపోయనే! సత్రంలో దెయ్యాలు తిరిమె. సత్రం కూలి పోయే దానికుండె. నిఖరంగా ఏదో బస్సు నన్ను ఎత్తేసేదానికుండె. రాతిరి దాకా సాధువుగా వున్న నువ్వు తెల్లారేటాళకు నా కీళ్ళు కీళ్ళు యిరిచేస్తివి. ఎందువల్ల? ఏమనుండాది శాస్త్రంలో? మెడమీద అయితే మరణభయం. తెలుసునా?'' అన్నాడు బైరాగి.

బైరాగి మాటల్లో చాలామందికి గురి కుదిరింది. వీరాస్వామికి మాత్రం బైరాగిపై మళ్ళీ ముక్కుల దాకా కోపం వచ్చింది. ''ఒరే ముసిలోడా! నిన్నగాదు. నీ శాస్త్రం ఈ పొద్దు ఖచ్చితంగా జరిగి తీరతాది. నీ నోటి కొచ్చిందంతా వదిరినావంటే ఈ రోజు నీ సావు జరిగిపోతాది'' అన్నాడు.

ఏం రాసుండాదో చూడమని- బైరాగి ఎదురుగా నున్న దంపతులు సతపోరసాగారు. బైరాగి పంచాంగం తెరిసి శాస్త్రం చూశాడు. 'తొడ మీదయితే........' అంటూ చదివి అర్ధోక్తిగా ఆపేశాడు బైరాగి.

''ఏం, ఏమనుండాది?'' అంటూ ముందు కొచ్చేశారు దంపతులు. నసుగుతున్నాడేకానీ బైరాగి గట్టిగా చెప్పడంలేదు. వీరాస్వామి బైరాగిని ప్రక్కగా లాగి ''ఏం రాసుండాది. సెప్పురా ముసిలోడా! ఈపొద్దు సావుమూడింది'' అన్నాడు.

బైరాగి ఆ పదాన్ని మనసులో వల్లించుకుంటున్నవాడల్లా, కాస్తా వీరాస్వామి చెవులో ఆ పదాన్ని ఊదేశాడు. దాంతో వీరాస్వామి పగలబడి నవ్వసాగాడు. కూలీలందరూ అతనికేసి విస్తుబోయి చూడ

''డబ్బుపోతే పోయిందిగానీ ఈ చీర ఓ మనోహర కావ్యంలా వుందంటున్నారండీ చూసిన వాళ్ళంతా.''

''ఒక కావ్యం ఏం ఖర్మ! నాలుగు కథలు, రెండు కవితల ఖరీదని చెప్పు'' అన్నాడు రచయిత భర్త.

—మాదు మురళి (విజయవాడ)

సాగారు. బైరాగి స్థబ్దుడై పొయ్యాడు.

"ఏవి రాసుండాదో సెప్పన్నా! మల్లా నవ్వుదువుగానీ" అంటూ ఎదురుగా నున్నావిడ వీరాస్వామిని కుదిపింది.

"ఏవి రాసుండదా?" అంటూ మళ్ళీ నవ్వి ఓ సారి ఆమెకేసి పరకాయించి చూపి, కడుపు దగ్గర చూపు నిలిపి- "నీకు నాలుగు నెలల్లో బిడ్డ పుడతాడంట" అంటూ మళ్ళీ నవ్వు మొదలంకించు కున్నాడు.

దాంతో ఆవిడ భర్తకేసి తిరిగి,చిరు నవ్వు చిందించి, మళ్ళీ బైరాగితో- "ఏం బిడ్డ?" అని అడిగింది.

బైరాగి ఏదో చెప్పడానికి నోరు తెరవడంతో, వీరాస్వామి కల్గజేసు కుని- "ఏం బిడ్డా? కవలలు పుడ్తారు. ఒక ఆడ, ఒక మగ" అంటూ మళ్ళీ నవ్వసాగాడు. అలా అలసి పోయేదాకా నవ్వి, బైరాగిని జబ్బ పుచ్చుకొని బాటలోకి లాక్కు- పోయాడు.

"ఒరే సన్నాసోడా! ఇంత దేశం తిరిగినానన్నావు. ఇంత సిదిగినా నన్నావు. నీకు యిన్నేండ్లు వచ్చుం డాది. మూన్నాళ్ళు నేను బైరాగుల సత్రంలో పస్తు పడుకోనుంటే ఏ శాస్త్రమూ తిండి పెట్లేదు. నాలుగో నాడు పొద్దు పొయ్యేదాక రాళ్ళు గొడ్తేగానీ తిండి పుట్టలేదు. ముసి లోడివి, నువ్వీ వుడిగిన కాలంలో ఒంటిగా కానరాని సత్రంలో అఘో రిస్తే నీకు గుక్కెలోకి నీళ్ళు పోసే దెవరు? ఈ బయింతో నువ్వు బల్లి పడి కాదు, సీమ కరిసినా సచ్చి పోయేటట్టుండావు. అది నీ కింద పడిందో, నువ్వే దానిమీద పడితివో? అదేందో పడిందని నిన్నంతా భయ పడి సస్తివి. కాకపోతే మొగుడూ, పెళ్ళావూ( నీ ముందర కూసోని శాస్త్రరం సెప్పమంటే భార్య 'వ్యభిచారి' అంటావా! అదే మాట దాని మొగుడు వినివుంటే నీకీ పొద్దు బాలిమీద నూకలు చెల్లిపోయి వుండు. కాయితల్లో ఏముందిరా! సీమలబారుల మాదిరి అక్షరాలు, చించిపొట్లాలు కడితే బఠాణాలు. లోకం చూసి తెలుసుకో! మనిసి చూసి మాట్లాడు. శాస్త్రరాలు! జాత కాలు మనిషికి తిండి బెట్టవు. ప్రాణము బొయ్యవు. బిడ్లు పుట్టీవు. తెలుసుకో! దేనికయినా కండల్లో బలముండాల! మనసులో దిమాకుం డాల! సెమటోడ్చి పని సెయ్యాల!" అంటూ తుండుగుడ్డ దులిపి భుజాన వేసుకుని మాటిమాటికీ పొద్దువైపు జూస్తూ, రోడ్డు వెంబడి నడవ సాగాడు వీరాస్వామి. *